
# వర్షం

సయ్యద్ ఇర్ఫాన్ బాషా

సాహితీ నదాల్లోనూ, కవుల కలాల్లోనూ, పసికందు బోసి నవ్వులోనూ, వేకువలోను, పెల్లుబికే భావ తరంగంలా... తెల్లటి కాన్వాస్‌పై ఆకుపచ్చటి రంగును పులిమి చమ్కీ పౌడర్‌ను చిలకరించినట్లుగా .. మనిషి - పక్షీ, గొడ్డు-గోదా, మట్టీ-మొక్క కలిపి ఒకే కుటుంబం అగుపించేలా వుంటుంది మా ఊరు.

నేనూ నా నేస్తాలు పొలాల గట్లమీద పరుగెత్తడం, పిల్ల కాలువలో పడి ఈత కొట్టడం, రాళ్ల విసిరి చింతకాయలు రాలగొట్టడం, తోటమాలి కళ్లు గప్పి జామకాయలు దొంగిలించడం లాంటి నిత్యకృత్యాలతో మా దైనందిక జీవితం సంతుష్టిగా సాగిపోతుంది. ఒకరోజు తొలకరి జల్లు పడడంతో ఊరంతా పొలాల వైపు పరుగులెత్తారు. తొలకరి కురిసిందంటే మా పల్లెకు పండుగ. ఒకటే హడావిడి. పట్టలేనంత సంబరం.

కచ్చా పోసుకుని చేలోకి దిగారు ఆడవాళ్లంతా. సాల్లు కట్టడంలోను, నార అందివ్వడంలోను మునిగిపోయారు మగాళ్లు. అమ్మా-నాన్న కూడా ఆ జనంలో కలిసిపోయారు. పొలం గట్టున వున్న నేరెడు చెట్టునెక్కి నేను పళ్లుకోసి కిందకు వేస్తూంటే చెట్టు కిందవున్న నా నేస్తాలు



ఏరుకుంటున్నారు. రాత్రి కురిసిన జల్లులకు చెట్టు కొమ్మలన్నీ తడిసి వుండడంతో పట్టు సడలి 'అమ్మా..'! అని అరుస్తూ చెట్టు కిందనున్న బురద గుంటలో పడిపోయాను.

★★★

వారం రోజుల కిందట ఆడా–మగా తేడా లేకుండా ఆడుకున్న నాలో ఎప్పుడూ లేని కొత్త ఆలోచనలు అంకురించాయి. తొలకరి జల్లు కురిసినప్పుడు ఊరి జనంలో ఏర్పడిన ఆరాటం లాంటి హృద్వేగం నాలో ఎందుకు కలుగుతోందో అర్థం కావడం లేదు. కుబుసం విడిచిన పాములా హుషారు ఉరకలెత్తిస్తున్నా.. బద్ధకం లాంటి మత్తు నిస్సత్తువను నింపుతోంది. మొదట సాధారణంగా కనిపించినా... తర్వాత పరవళ్లు తొక్కుతున్న ఈ మత్తు ప్రవాహ తీవ్రతలో నాలో ఏవేవో మార్పులు జరిగాయి. హఠాత్తుగా ఒంటరిదాన్ని చేశారు. నాతో తిరిగిన నేస్తాలలో మగ పిల్లల్ని నా దరికి రానివ్వకుండా చేసింది అమ్మ. స్వర్ణయుగం ముగిసింది.

★★★

పట్నం నుంచి అత్తయ్య, మామయ్య, కామేశం బావా వచ్చారు. కాదు నాన్నే పిలిపించాడు. బావ పెద్ద చదువు చదివాడు. అమ్మ ద్వారా తెలిసింది బావతో నాకు పెళ్ళి నిశ్చయించడానికే వాళ్లని నాన్న పిలిపించాడని. సాయంత్రానికల్లా వాళ్లు వెళ్లిపోయారు. ఓ వారం రోజుల తర్వాత మావయ్య ఒక్కడే మళ్లీ వచ్చాడు. నాతో పెళ్లి నిశ్చయించిన వేళా విశేషమని, బావకు సర్కారీ కొలువు వచ్చిందని, వెంటనే పెళ్లి జరిపించేద్దామని అంటున్న మావయ్య సంతోషంలో అమ్మా, నాన్నా భాగం పంచుకున్నారు. బావ వరకట్నం వద్దనడంతో ఆ డబ్బుతోనే పెళ్లి వైభవంగా జరిగింది. పెళ్లైన మరుసటిరోజే బావ ఉద్యోగంలో చేరడానికి పొరుగూరు వెళ్లిపోయాడు. తెలిసిన అత్తా మామలే కాబట్టి, పైగా నా వల్ల బాగా కలిసి వస్తుందని నన్ను కాళ్లు కింద పెట్టనివ్వకుండా నౌకర్లు – చాకర్లతో సకల రాచమరియాదల మధ్య బావ దగ్గర లేని వెలితి తెలియకుండా యేడాది గడిచిపోయింది.

పదిరోజులు సెలవు పెట్టి బావ ఊరికొచ్చాడు. ముహూర్తబలమూ కలిసిరావడంతో ఆ రాత్రే మాకు శోభనం ఏర్పాటు చేశారు. నన్ను ముస్తాబు చేసి పాలగ్లాసుతో గదిలోకి పంపించారు. పాల గ్లాసందుకున్న బావ దాని పక్కన పెట్టి నా భుజాలపై చెయ్యివేసి అలంకరించిన మంచంపై కూర్చోబెట్టాడు. అగరొత్తుల సువాసన గదంతా నిండుకుంది. నిశ్శబ్ద వాతావరణాన్ని చీలుస్తూ బావ అడిగాడు. "ఏడాది నుంచి దాచుకున్న ఊసులెన్నో నీతో పంచుకోవాలని ఉన్నా ఇప్పుడు సందర్భం కాదు. పైగా సమయం అస్సలు చాలదు'' అని. 'సమయం చాలద'ని నొక్కి మరీ చెప్తున్నప్పుడు నా వళ్లంతా పులకింతల తాకిడికి గురైంది.

'మనిషి భాష కనిపెట్టి చాలా పొరపాటు చేశాడు. మనసులోని భావాల్ని వ్యక్తపరచడానికి, భాషేం సరిపోతుందనీ' చెప్తూ ఆగిపోయి, మొగ్గలా ముడుచుకుని కూర్చున్న నాకు దగ్గరగా జరిగి నన్ను పొదవి పట్టుకుని 'నువ్వేం మాట్లాడవా?' అన్నాడు. బావంటే భయం, భక్తి, గౌరవంతో పాటు ప్రేమ వున్నప్పటికీ పురుష స్పర్శ ఎరుగని నా శరీరం బావ పొదవి పట్టుకొని వుండడం వల్ల తెలీని అనుభూతుల మధ్య నా మనసు సిగ్గుతో చితికిపోతూ వుంది. ఏమీ మాట్లాడలేకపోయాను.

"ఓహో సిగ్గువల్ల మాటలు పెదవులు దాటడం లేవనుకుంటా! పెదవులంటే గుర్తొచ్చింది. నీ పెదవులు వణుకుతుంటే నమిలేందుకు సిద్ధం కమ్మని నా పెదవులను ఆహ్వానిస్తున్నట్టున్నాయి. నీ యవ్వన ప్రతీకలైన క్షీర కలశాలు నన్ను ఊపిరి తీయలేని తమకంతో ఇరుకున పెడుతున్నాయి. బొడ్డుకింద చీరకట్టు నన్ను పరవశుణ్ణి చేస్తోంది. ఈ శోభనం గదిలోని తూలికా తల్పంపై ఇప్పుడు మొదలుపెట్టబోతున్న యుద్ధం ప్రతీరాత్రీ నిత్యనూతనంగా, నిరాఘాటంగా కొనసాగుతూ, నిత్యం నన్ను ఓడిస్తూ చిత్తుచిత్తుగ అలసిపోవాలని ఉంది'' ... ఏకబిగిన చెప్పుకొచ్చాడు బావ.

నాలో సిగ్గు పాల నురగలా ఉబికి వచ్చింది. బావ అంత శృంగారం నిండిన భావ కవిత్వాన్ని ఒలకబోస్తాడనుకోలేదు. నేను సిగ్గులోంచి తేరుకునే లోపే బావ నన్ను తన రెండు చేతుల్తో చుట్టేశాడు. నాలో గుండె వేగం పెరిగింది. నన్ను పూర్తిగా తన కౌగిట్లోకి తీసుకున్నాడు. తన పెదవులతో నా పెదవులను అదిమిపట్టి అతికించాడు. అదివరకు ఎరుగని తొలి ముద్దు రుచి తాలూకు మధురానుభూతులను బావ పెదవులు రుచి





## ఎవరికోసం ఎదురుచూపు

టెక్సాస్ ప్రాంతంలో ఎక్కువగా కనిపించే ఈ కముజు పిట్టలు వలసపక్షులుగా కూడా ముద్రవేసుకున్నాయి. ఒకే ప్రాంతంలో కనీసం మూడు నెలలు కూడా జీవించని ఇవి ఎక్కువగా చెట్ల బెరళ్లు, పురుగులను తింటూ జీవిస్తాయి. ఇవి వచ్చే పదేళ్లలో అరుదైన పక్షుల్లో చోటు చేసుకుంటాయేమోనని టెక్సాస్ సాంక్చురీ అధికారుల భయం.

చూపిస్తున్నాయి. నెమ్మదిగా నాలోని సిగ్గు హరించుకుపోసాగింది. నిమిష నిమిషానికి బావ చేష్టలు హద్దులు చెరిపేస్తున్నాయి. మునివేళ్లతో నా శరీరమంతా పాకి తన్మయురాల్ని చేస్తున్నాడు. పెళ్లికి ముందు ఓణీ పక్కకు జరిగినా... లంగా కాలి మడమలు దాటి పైకి జరిగినా అమ్మ తిడుతూ వుండేది. అటువంటిది ఇప్పుడు బావ చేష్టలకు మైమరచిపోతున్న నాకు ఒంటిమీద బట్టల స్పృహ లేదు. ఒక్కొక్కటిగా అన్నింటినీ తొలగించేస్తున్నాడు. వెచ్చని శ్వాసల మధ్య బావను గట్టిగా కౌగిలించుకొని అలాగే మంచమ్మీదకు ఒరిగిపోయాను. నా శరీరమంతా అతలాకుతలమైపోతున్న తారాస్థాయి ఘడియల్లో నా మీద నుంచి బావ పక్కకి ఒరిగిపోయాడు. నోటిదాకా వెళ్లిన ముద్దని లాగేసినట్టు, శిఖరాగ్రాల కెక్కించి తోసేసినట్టు, ఆ ... బాధ, ఆ .. అశాంతి, ఆ... ఆరాటం తమాయించుకోలేక బావ మీద పడ్డాను. మగతగా సోలిపోయాను. 'ఆడది అలా బరితెగించకూడదం'టూ నన్ను పక్కకు తోసేశాడు. ఉడికిపోతున్న రక్తం వేడినంతా చెమట రూపంలో బయటకు చిమ్మేసింది. తొలిరేయి కరిగి పోయింది.

మలిరేయి బావ నా దగ్గరికొచ్చి "సంపాదనలో పడి యాంత్రిక జీవనంలో కూరుకుపోయాను. నా హృదయం ఎలాంటి స్పందనలూ ఎరుగని జడ పదార్థం. తొలిరేయి కాబట్టి ఏదో మొక్కుబడిగా నీతో... అలా..'' అని చెప్తూ తలదించుకుంటూ ఆగిపోయాడు. నా తలమీద వడగళ్లు పడ్డట్టయింది. కొద్దిసేపు మా ఇద్దరి మధ్య నిర్మానుష్యం రాజ్యమేలింది. బాధను దిగమింగుతూ, మంచం మీదకు వాలిపోయాను. ఆయన స్వతహాగా మంచివారే. నెమ్మదైన మనిషి. పల్లెత్తుమాట అనరు. లోటు తెలియనివ్వకుండా అన్నిటిని అందుబాటులో వుంచారు. నన్ను మెట్టింటి అదృష్టంగా అభివర్ణిస్తారు. మాకు రాజీపడని అంశం ఏదైనా వుంది అంటే "అదొక్కటే...''!

నేను ముభావంగా ఉండటాన్ని అత్తయ్య గుర్తించింది. "ఒరేయ్...! నీకెలాగూ సెలవులు కదా...! కోడలు పిల్లను తీస్కొని ఓసారి వాళ్ల ఊరెళ్లి రాకూడదూ..! మనల్నడగడానికి మొహమాట పడుతోంది కాని, తన మనసంతా పుట్టింటివైపే వుందిరా'' అంది బావతో. నా ముభావానికి కారణం పుట్టిల్లు కాదని అత్తయ్యకేం తెల్సు. అయినా వాతావరణం మార్పు నా మనసు కోరుకుంటుంది. బయల్దేరాం.

★★★

"ఒరేయ్ కామేశమా....! రేపో, మాపో తొలకరి జల్లు పడే అవకాశాలున్నాయి. నేను పక్కూరికి విత్తనాలు కొనడానికి వెళ్తున్నా! నువ్వు పొలం వైపు వెళ్లి రాకూడదా! కూలీలు ఎరువులు చల్లడానికి వెళ్లారు. వాళ్లతో పని చేయించినట్టూ వుంటుంది. నీకు కాలక్షేపంగానూ వుంటుంది'' అన్నాడు నాన్న.

మేనల్లుడే కావడంతో చిన్నప్పట్నుంచి "ఒరేయ్ కామేశమా!'' అనడం నాన్నకు అలవాటు. పొలం పనులు అలవాటుండడంతో బావ సరేనన్నాడు.

మా పెరట్లో పూలచెట్లు, జామచెట్టు, కానుగ చెట్టు వున్నాయి. వాటినుంచి తీపి, చేదు, వగరు వాసనల్ని కలగాపులగం చేసి వీచే గాలి నా

ఆయన స్వతహాగా మంచివారే. నెమ్మదైన మనిషి. పల్లెత్తుమాట అనరు. లోటు తెలియనివ్వకుండా అన్నిటిని అందుబాటులో వుంచారు. నన్ను మెట్టింటి అదృష్టంగా అభివర్ణిస్తారు. మాకు రాజీపడని అంశం ఏదైనా వుందీ అంటే "అదొక్కటే...''!

ముఖానికి తాకి ముంగురుల్ని వెనక్కు తోసుకుంటూ అలాగే వెళ్లిపోయింది. మలయమారుతంలా నా బుగ్గల్ని సుతారంగా స్పృశిస్తూ, గిలిగింతలు పెడుతూ వుంటే ఆ హాయిలో నా మనసు తేలిపోతూ వుంది. ఇంట్లో వంట పని వున్నా... అటువైపు మనస్కరించట్లేదు. అలాగే చెట్టు నీడన నా ప్రమేయం లేకుండానే కూర్చుండిపోయాను. బాల్యపు స్మృతులు ఒక్కసారిగా అలా... అలా.. కళ్లముందు కదలాడాయి. పొలం గట్లు, పిల్ల కాలువలు, ముఖ్యంగా నేరేడుచెట్టు సజీవంగా గుర్తొచ్చాయి. మనస్సు ఆవైపే లాగేస్తోంది.

ఓ గంటలో వంట పని ముగించేసి బావకోసం క్యారేజి సర్దుకొని పొలం బయల్దేరాను. నా స్వేచ్ఛా స్వరాజ్యంలోకి అడుగుపెట్టాను. ఒక్కసారిగా నా 'స్వర్ణయుగం'లోకి వచ్చేశాను. సర్వం మర్చిపోయాను. చిన్న పిల్లలా మారిపోయాను. బంతిపూల మీద వాలుతున్న తుమ్మెదను పట్టుకోవాలని వెంబడించాను. తోటంతా పరుగులెత్తాను. కొద్దిసేపటికి ఆయాసంతో రొప్పుతూ ఓచోట కూలబడిపోయాను. తుమ్మెద దొరకలేదన్న నిరుత్సాహాన్ని బరువుగా వీస్తున్న గాలి తోసుకెళ్లింది. గాలిలో ఏదో వగరు వాసన.

పరిశీలనగా పరికించాను. అవును. అది నాకు బాగా పరిచయమున్న వాసనే. దాన్ని నా బాల్యంలో చాలాసార్లు ఆస్వాదించాను. వర్షం రాబోతుందని తెలియజేస్తూ వీస్తున్న గాలిలోనిదా వాసన.

నా తల మీద పాపిట్లో పడిన ఓ వానచుక్క నుదుటి మీదుగా ఆపై ముక్కు మీదుగా జారి నా పెదవుల మధ్య ఆవిరైపోయింది. చినుకు చినుకుగా కురుస్తున్న వర్షంలో మట్టిబెడ్డలు తడిసి పొంగి పగుళ్లు ఇస్తూ వుండే ఆ ఆనందం నాలో ఉప్పొంగిపోతూ వుంది.

నెమ్మదిగా లేచి నిలుచున్నాను. నా మీద పడ్డ ప్రతీ చినుకు నాలోనే ఇంకిపోతున్న అనుభూతి. మరుగుతున్న నూనె మూకిట్లో చిలకరించిన నీటి చుక్కల్లా నామీద పడ్డ చినుకులన్నీ దాహంకొన్న నా తనువు మీదే జీర్ణమైపోయాయ్. ఈదురుగాలి వచ్చి వాన చినుకులతో కలిపి బలంగా నా ముఖాన్ని ఢీకొట్టింది. ఏదో తెలియని మత్తు నన్ను అచేతనురాల్ని చేస్తుందిలాగనిపించింది.

అనిర్వచనీయమైన హాయిలో మునకలేస్తున్న నా మనసు పరిసరాల్తోపాటు ఒంటి స్పృహను సైతం కోల్పోయింది. ఈదురుగాలికి నా చీర ఎప్పుడో లాగి పారేసినట్లుగా అల్లంత దూరాన పడి వుంది. ఉరుములు మొదలయ్యాయి. భయంతో చెల్లా చెదరైన నా మనసు వర్షంలో తడిసి ముద్దగా మారి పులకింతల మూసలో పోతపోసుకుంది. నెమనెమ్మదిగా అవశనైపోతూ కళ్లు తమకంగా మూతపడ్డాయి. క్షణక్షణానికి చల్లబడిపోతున్న నా తనువు హఠాత్తుగా గాలికెదురుగా పెట్టిన నిప్పుల కుంపటిగా మారిపోయింది. నా గడ్డం చివర నుంచి ధారకట్టిన నీటిని ఆత్రంగా తాగుతూ 'ముద్దు' ముద్దర్లు గుద్దుతున్న పెదాల నుండి ఆ వేడి పుట్టుకొస్తున్నట్లు నాకు లీలగా తెలుస్తుంది.

మైకంగానే కళ్లు తెరిచి చూశాను. ఎదురుగా, అతి దగ్గరగా... బావ! కొద్దిక్షణాలపాటు వర్షంలోని హోరు నా గుండెలో ప్రతిధ్వనించింది. ఆరాధనగా బావ నన్ను తన చేతులతో చుట్టేశాడు. సంవత్సర కాలంగా అణగారిపోయి ఈ జన్మలో తీరదనుకున్న కోరిక ఒక్కసారిగా కదంతొక్కి కెరటంలా ఎగిసింది. ఆ సౌఖ్యజ్వాల నన్ను పరిసరాల్ని పట్టించుకోవద్దని ప్రలోభపెట్టింది.

ఊహించనంత శక్తి నాలో ఉదయిస్తున్నా... ఊహకందనంతగా బలహీనురాలినైపోతున్నాను. పరవశంతో పొంగిపోతున్నా... నిలబడేందుక్కూడా శక్తి చాలడం లేదు. సుఖాన్ని జుర్రుకోవాలనే వెర్రి కోరికతో బావ మీద కొరిగిపోయాను. ఇద్దరం తడిసి ముద్దవుతూనే మెత్తటి నల్లరేగడి నేలమీదకు వాలిపోయాం. చుట్టూవున్న పూలచెట్ల నుండి గుప్పుగుప్పున కుమ్మరిస్తున్న పరిమళాలు తమకంగా మమ్మల్ని మరింత రెచ్చగొట్టాయి.

బావ నన్ను ముద్దుపెట్టుకున్నప్పుడల్లా తడిసిన నా ఒళ్ళు విచిత్ర శబ్దాలతో మోహం రేకెత్తించసాగింది. ఒకరి ఎంగిలి మరొకరు జుర్రుకుంటున్న సమయంలో నేను బావ పెదవిని కొరికేశాను. రక్తపు వేడితో ఎంగిళ్ల రుచి మరింత కైపివ్వసాగింది. రక్తం రుచి మరిగాక కామేశం బావలోని కాముడు జూలు విదిలించాడు. కసిగా నన్ను ఆక్రమించాడు.

కాలం ఇలాగే ఆగిపోతే ఎంత బాగుణ్ణో అని చాలామందికి అనిపిస్తుందట. కాని నాకు మాత్రం ఆ కాలానికి అతీతంగా బావ కౌగిట్లో ఇలాగే ఉచ్ఛ్వాస, నిశ్వాసల వేడి నిట్టూర్పుల మధ్య నా కొనఊపిరి పోతే... అంతకుమించిన ఎలాంటి వరమైనా ఇంత మధురంగా వుండదనిపిస్తుంది.

మా ఇద్దరి తనువుల్తోపాటు వర్షం కూడా శాంతించింది. జోరు వర్షం చినుకులుగా మారింది. పాలిపోయిన తోటకూర కాడలాగ నన్ను ఆనుకొని బురదలోనే వాలిపోయాడు. కొద్దిసేపటి వరకు ఒకరి ముఖం మరొకరు చూసుకోవడానికి సిగ్గు పడ్డాం. బావైతే మరీనూ...

''ప్రకృతి ఎంత మహత్తరమైందో చూశావా బావా... పరిసరాలన్నీ బురదమయమై వున్నా.. మనిద్దర్నీ ఇలా...'' అని కొద్దిసేపాగాను. ''బావా... ఈ వాతావరణం నీకెలాగనిపిస్తుంది'' అడిగాను మళ్లీ.

''మాటల్లో చెప్పలేనంత...! రకరకాలుగా ఎన్నో అనుభూతుల్ని నా స్వంతం చేసింది. భిన్న కోణాల్నుంచి నేను ఈ వాతావరణాన్ని ఆస్వాదించాను. ముఖ్యంగా తడిసిన మట్టి, పూలవాసన నన్ను బాగా రెచ్చగొట్టాయి. ఎంతగా అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదనుకుంటా. మరీ బురదలోకి కూరుకుపోయి ఉన్నావ్. నీకేమనిపిస్తుంది'' అడిగాడు బావ.

''కొద్దిసేపటి క్రిందటి నుండే ఈ ప్రకృతిని నువ్వు ఆస్వాదిస్తున్నావ్ బావా! అలాంటి ప్రకృతి ఒడిలో పెరిగిందాన్ని నేను. ముఖ్యంగా ఈ పొలం, మట్టి, పిల్లకాలువ, నా స్వప్నాలకు ఆలవాలం. వర్షం నా బాల్య నేస్తం. ఒక్క మాటలో చెప్పాలంటే 'స్వర్గతుల్యం' అనడం బహుశః అతిశయోక్తి కాదేమో! ఈ పొలంతో నా అనుబంధం వర్ణనకు అందనిది. నీకో విషయం చెప్పనా బావా! నా బాల్యమంతా ఈ పొలంలోనే గడిచింది. ఈ పొలంలోనే తొలకరి జల్లప్పుడు నేరేడు చెట్టుకింద నేను పెద్దమనిషినయ్యాను. ఇప్పుడూ ఇదే పొలం లోనే తొలకరి సమయంలోనే ఇదే నేరేడు చెట్టుకింద మన శోభనం'' (కొంచెం సిగ్గు). సిగ్గువల్ల చెప్పలేక పోయాను.

''ఇదంతా యాదృచ్ఛికమంటావా...! లేకపోతే పొలం మహత్తంటావా...?!'' అడిగాడు.

''నూటికి నూటాపదహారు పాళ్ళు ప్రకృతి మహత్తు. లేకపోతే జడత్వం పేరుకుపోయిన నీలో ఉద్రేకం.... ఎలా సాధ్యం...?''

''ఏయ్...! కొంటెపిల్లా...!! నాలో జడత్వం లేదు. ఉంటే గింటే 'స్టార్టింగ్ ట్రబుల్' ఉండొచ్చు'' అన్నాడు నా ముక్కును గిల్లుతూ...

అప్పటికే మా తనువులు బురదను పులుము కొని వున్నాయి. అయినా చిందులు వేసే మా మనసులకు ఆ చిత్తడి నేలే పూలపాన్పు అయింది. తీరదనుకున్న కోరిక, అసంభవమనుకున్న సౌఖ్యం, చెదిరిపోయిన స్వప్నం ప్రత్యక్షమైన శుభఘడియలే శోభన ముహూర్తంగా ప్రకృతి మాత నిర్ణయించింది. అలుపు తీరిన బావ మళ్లీ నా మీదకు ఆకలిగొన్నవాడిలా వచ్చాడు. సాదరంగా ఆహ్వానించి తమకంగా నా తనువుని విందు భోజనంలా అర్పించాను.

కేకలు, ఈలలు, అరుపులు, సన్నగా వినపడడంతో పూల చెట్లలోనుండి తలెత్తి చూశాము నేను, బావ. 'తొలకరి' కురిసినప్పుడు రైతుల్లో వెల్లివిరిసే ఆనందానికి ప్రతీకలు ఆ సవ్వళ్లు.

మా ఇద్దరిలో కంగారు మొదలైంది. ఇద్దరం లేచి పరిగెత్తాలని ప్రయత్నించాం. తీరా చూసు కుంటే మా శరీరాల మీద నూలుపోగైనా లేదు. వెంటనే ఏమీ ఆలోచించలేకపోతున్నాం. బట్టలెక్కడున్నాయో అని వెదికాం. ఒక్కొక్కటి ఒక్కోచోట బురదలో కూరుకుపోయి వున్నాయి. వాటిని తీసి పక్కనే వున్న పిల్లకాలువలో ముంచి తీసి విదిలించాను. వెంటనే తొడుక్కున్నాం. బట్టలకున్న బురద పూర్తిగా పోలేదు. ఊరి జనం దగ్గరౌతున్న కొద్దీ మాలో కంగారు పెరిగిపోతూ వుంది. వారి ముందు అలా అవతారంగా వెళ్లలేక నేను, బావ సిగ్గుతో చితికిపోయాం.

**నీకో విషయం చెప్పనా బావా! నా బాల్యమంతా ఈ పొలంలోనే గడిచింది. ఈ పొలంలోనే తొలకరి జల్లప్పుడు నేరేడు చెట్టుకింద నేను పెద్దమనిషినయ్యాను. ఇప్పుడూ ఇదే పొలం లోనే తొలకరి సమయంలోనే ఇదే నేరేడు చెట్టుకింద మన శోభనం**

ఇంతలో వాళ్లంతా మాకు దగ్గరగా వచ్చేశారు. వాళ్లంతా మమ్మల్ని చూసి విరగబడి నవ్వారు. వాళ్లలో అమ్మ కూడా వుంది.

''ఏంటే... ఈ వేశమేంది?'' అమ్మ అడిగింది.

బావకు స్టార్టింగ్ ట్రబుల్ కదా! నోరు పెగల్లేదు. నేనే చెప్పాను. ''ఏం లేదమ్మా! గట్టుమీద నుంచి జారిపడ్డాను. నన్ను పట్టుకోబోయి బావ కూడా పడ్డాడు'' సన్నగా గొణుగుతూ అన్నాను.

దాంతో అందరూ మరోసారి ఘొల్లుమన్నారు.

★ ★ ★

సంవత్సరం గడిచింది. పురిటికి పుట్టింటికి వచ్చాను. బాబు పుట్టాడు. బాబును చూడడానికి బావ వచ్చాడు. అదేరోజు తొలకరి జల్లులు పడ్డాయి. అమ్మా, నాన్న, ఊరి జనం పొలాలవైపు పరుగులు తీశారు.

బాబును ఉయ్యాలలో పడుకోబెడ్తున్న నా దగ్గరకు బావ వచ్చాడు. ''ఏయ్...! పొల మెల్దామా...!'' కన్నుగీటుతూ సన్నగా నసిగాడు.

''ఊ... అలాగే వెళ్దాం.. 'స్టార్టింగ్ ట్రబుల్' వుంటే చెప్పు. అలాగే వెళ్దాం'' అన్నాను నేను ఊరిస్తూ. నేను ఉలిక్కిపడేలా బిగ్గరగా నవ్వాడు బావ. కొద్దిసేపటికి తమాయించుకుని బావతో శృతి కలుపుతూ మరోసారి పాత జ్ఞాపకాల్ని నెమరువేసు కుంటూ కౌగిలి బందీలయ్యాం.

★

## హై-టెక్ పార్టీ పేర్లు

చంద్రబాబునాయుడు 9 ఏళ్ళపాటు ఆంధ్రప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా వుండడానికి కారణం, ఆయన కంప్యూటర్లకి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిశ్రమకి ఇచ్చిన ప్రాముఖ్యత అని, ఇతర రాజకీయ నాయకులు గ్రహించిన తక్షణం వాళ్ళ పార్టీల పేర్లు ఇలా మారతాయి.

* డి.యం.కె. : డిజిటల్ మున్నేట్ర కజగం
* ఏ.డి.యం.కె. : అడ్వాన్స్‌డ్ డిజిటల్ మున్నేట్ర కజగం
* యం.డి.యం.కె. : మైక్రోసాఫ్ట్ డెవలపర్స్ మున్నేట్ర కజగం
* టి.డి.పి. : టెక్నాలజీ డెవలప్‌మెంట్ పార్టీ (మిగతా పార్టీల్లా ఇదీ పేరు మార్చుకోవాల్సి వస్తుంది)
* బి.జె.పి. : బేసిక్ అండ్ జావా ప్రోగ్రామ్
* కాంగ్రెస్ (ఐ) : కాంగ్రెస్ (ఇన్ఫోటెక్)
* సి.పి.ఐ. : కంప్యూటర్ పార్టీ ఆఫ్ ఇండియా
* సి.పి.యం. : కంప్యూటర్ పార్టీ ఆఫ్ ఇండియా ( మేక్)
* సి.పి.ఐ. (యం.ఎల్) : కంప్యూటర్ పార్టీ ఆఫ్ ఇండియా (మేక్ అండ్ లైనెక్స్)
* టి.యం.సి. : ది మైక్రోసాఫ్ట్ కస్టమర్స్
* ఎస్.పి. : సాఫ్ట్‌వేర్ పార్టీ
* బి.ఎస్.పి. : బేండ్ విడ్త్ సప్లయర్స్ పార్టీ
* యు.డి.ఎఫ్ : యూనిక్స్ డెవలప్‌మెంట్ ఫ్రంట్
* ఎల్.డి.ఎఫ్ : లైనక్స్ డెవలప్‌మెంట్ ఫ్రంట్
* ఎస్.ఎఫ్.ఐ. : సాఫ్ట్‌వేర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా
* ఏ.బి.వి.పి. : అడ్వాన్స్‌డ్ భారతీయ విజువల్ బేసిక్ ప్రోగ్రామర్స్
* కె.ఎస్.యు. : కేరళ సాఫ్ట్‌వేర్ యూనియన్
* పి.టి. : పుతీయ టెక్నాలజీస్